మరో
# ప్రజా సంకల్పం

గురువారం, 08 అక్టోబరు 2026 | Evening News Bulletin | పేజీలు : 7

ప్రతి రోజూ సాయంత్రం మరో ప్రజాసంకల్పం ఈ-పేపర్‌లో వచ్చే సమాచారం కోసం
ఈ QR కోడ్‌ను స్కాన్ చేసి వాట్సాప్ ఛానల్‌లో జాయిన్ అవ్వండి.

# ఓట్ల చోరీపై తొలిపోరు వైయస్సార్ సీపీదే..

## ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో అర్ధరాత్రి అసాధారణ ఓటింగ్ శాతం

### పోలైన ఓట్లు, లెక్కింపు ఓట్ల మధ్య తేడాపై ఈసీని ఆది నుంచి నిలదీస్తున్న వైయస్సార్ సీపీ



*2024 సార్వత్రిక ఎన్నికల్లో ఓట్ల మాయాజాలం, ఇప్పుడు సర్ పేరుతో ఓట్ల తొలగింపుపై ఎలక్షన్ కమిషన్‌ను దేశంలోనే మొట్టమొదట ప్రశ్నించిందీ..వైయస్సార్ సీపీనే. ఏపీలో పోలింగ్ రోజు రాత్రి 11.45 గంటల నుంచి తెల్లవారుజాము 2 గంటల మధ్య రెండున్నర గంటల్లో అసాధారణ ఓటింగ్ శాతం.. ఈవీఎంల ట్యాంపరింగ్, వీవీ ప్యాట్ల దహనం, ఓట్ల తొలగింపు తదితర అవకతవకలపై ఈసీకి వైయస్సార్ సీపీ ఫిర్యాదులు, వినతిపత్రాలు ఇవ్వడంతో పాటు కోర్టుల్లో న్యాయ పోరాటం చేస్తోంది. ఇప్పుడు దేశవ్యాప్తంగా సర్ అక్రమాలు వెలుగు చూస్తున్న నేపథ్యంలో కాక్రోచ్ జనతాపార్టీ, ఇతర విపక్షాలు ఆందోళనలు చేస్తున్నాయి. కర్ణాటక, మహారాష్ట్ర, హర్యానా, ఉత్తర్ ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల అక్రమాలపై ప్రజెంటేషన్లు ఇచ్చి ప్రధాని మోడీని ప్రశ్నించిన రాహుల్ గాంధీ ఏనాడు అడ్డదారిలో సీఎం పీఠాన్ని చేజిక్కించుకున్న చంద్రబాబును మాత్రం ప్రశ్నించరు. వారిద్దరి మధ్య ఉన్న బలమైన హాట్ లైన్ బంధం వల్లే చంద్రబాబు పేరును రాహుల్ గాంధీ ఎత్తడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.*

### రాత్రి 11.45 గంటల నుంచి తెల్లవారుజామున 2 గంటల మధ్య అంటే రెండున్నర గంటల్లో 17,19,482 ఓట్ల నమోదుపై అనుమానాలు

### పోలింగ్ ముగిసిన 21 రోజుల తర్వాత కూడా కొన్ని ఈవీఎంల బ్యాటరీ స్థాయి 99 శాతం చూపడంపై వైయస్సార్ సీపీ అనుమానాలు

- ఈవీఎం, వీవీ ప్యాట్ల నంబర్లను వెరిఫై చేయాలని డిమాండ్
- ఈవీఎం బ్యాటరీలు, వీవీ ప్యాట్ల దహనం తదితర అక్రమాలపై ఈసీకి ఫిర్యాదు
- పలుమార్లు ఎలక్షన్ కమిషన్ కు వైయస్సార్ సీపీ ఫిర్యాదులు, రిప్రజెంటేషన్లు
- కోర్టుల్లో పిటిషన్లు వేసి న్యాయపోరాటం
- ఆ రెండు గంటల్లో పోలింగ్ శాతం 68.04 నుంచి 80.66 శాతానికి ఎలా పెరిగిందో ఇప్పటికీ బదులివ్వని ఈసీ
- ఈవీఎం, వీవీ ప్యాట్లను సరిపోల్చకుండా మాక్ పోలింగ్ మాత్రమే చేస్తామంటూ తప్పించుకున్న ఈసీ
- ఇప్పుడు సర్ పై సీఈసీ రాజీనామా కోరుతూ కాక్రోచ్ జనతా పార్టీ, విపక్షాల ఆందోళనలు
- కర్ణాటక, మహారాష్ట్ర, హర్యానా, ఉత్తర్ ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల అక్రమాలపై రాహుల్ గాంధీ ప్రజెంటేషన్లు
- ఏపీలో ఓటు చోరీపై, చంద్రబాబు అడ్డదారిలో గద్దెనెక్కడంపై ఎక్కడా ప్రస్తావించని రాహుల్ గాంధీ
- చంద్రబాబు, రాహుల్ గాంధీ హాట్ లైన్ బంధానికి ఇదే సాక్ష్యం

## రాహుల్ - చంద్రబాబు హాట్ లైన్ బంధం

దేశంలోనే తొలిసారి ఓట్ల మాయాజాలంపై వైయస్సార్ సీపీ ఈసీని నిలదీయగా.. ఇప్పుడు సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలంటూ కాక్రోచ్ జనతాపార్టీ చేస్తున్న ఉద్యమం చేస్తోంది. ఈ క్రమంలో విపక్షాలు కూడా వారితో గొంతు కలిపాయి. కాంగ్రెస్ పార్టీ లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కూడా వారికి మద్దతిస్తున్నారు. గతంలో కర్ణాటక, మహారాష్ట్ర, హర్యానా, ఉత్తర్ ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో పలు చోట్ల జరిగి ఓట్ల చోరీపై రాహుల్ గాంధీ ప్రజెంటేషన్లు ఇచ్చారు. అప్పుడు కానీ.. ఇప్పుడు కానీ ఏపీలో ఓట్ల చోరీ గురించి మాత్రం ప్రస్తావించరు. మోడీని ప్రశ్నిస్తున్న రాహుల్..అదే మోడీ ఎన్ డీ ఏలో భాగస్వామిగా ఉన్న చంద్రబాబును మాత్రం నిలదీయరు. ప్రజాబలం ఉన్న జగన్ స్థానంలో ఏమాత్రం ప్రజాబలం లేని చంద్రబాబు అడ్డదారిలో గద్దెనెక్కినా.. రాహుల్ ప్రశ్నించరు. వారి మధ్య ఉన్న హాట్ లైన్ బంధానికి ఇదే నిదర్శనం.

- మిగతా 2,3,4 పేజీల్లో..



# ఓట్ల చోరీపై తొలిపోరు వైయస్సార్ సీపీదే..

**2025 జూలై 3న**

## అర్ధరాత్రి అసాధారణ ఓటింగ్ పై ఈసీకి వైయస్సార్ సీపీ ఫిర్యాదు

2024 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఏపీలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవీఎం) సాంకేతిక పనితీరులో మాయాజాలం, ఈవీఎంలలో పోలైన ఓట్లకు (ఫారం 17 ప్రకారం) లెక్కించిన ఓట్లకు (ఫారం 20) మధ్య భారీ వ్యత్యాసం ఉండటం, అదే రోజు రాత్రి ఈసీ తొలుత ప్రకటించిన పోలింగ్ శాతానికి, ఆ తర్వాత నాలుగు రోజులు గడిచాక ప్రకటించిన పోలింగ్ శాతానికి మధ్య దేశంలోనే అత్యధికంగా భారీ తేడా ఉండటం,.. తొలుత ప్రకటించిన దానితో పోలిస్తే అనూహ్యంగా ఏకంగా 12.54 శాతం పెరగడం.. దీనివల్ల సగటున ఒక్కో శాసనసభ స్థానంలో 28 వేల ఓట్లు, లోక్ సభ స్థానం పరిధిలో 1.96 లక్షల ఓట్లు పెరగడం.. అంతిమంగా ఇది 87 శాసనసభ స్థానాల పరిధిలో గెలుపోటములు నిర్దేశించడం.. తదితర అంశాలపై 2025 జూలై 3న వైఎస్సార్సీపీ (YSRCP) నేతల బృందం కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. పలు నియోజకవర్గాల్లో ఈవీఎంల పనితీరు అనుమానాస్పదంగా ఉందన్న అంశాన్ని సాక్ష్యాధారాలతో సీఈసీ ముందు ఉంచింది. ఈవీఎంలపై సర్వత్రా అనుమానాలు రేకెత్తుతున్న నేపథ్యంలో వాటిని పక్కన పెట్టి బ్యాలెట్ విధానంలో ఎన్నికలు నిర్వహించాలనే డిమాండ్ ను సీఈసీ దృష్టికి తీసుకువచ్చింది. ఢిల్లీలో వైవీ సుబ్బారెడ్డి, పి. మిథున్ రెడ్డి, బెల్లాన చంద్రశేఖర్‌లతో కూడిన ఈ ప్రతినిధి బృందం ఎన్నికల కమిషన్‌ను కలిసి ఆంధ్రప్రదేశ్ ఎన్నికల సరళిపై పలు కీలక ఆధారాలను అందించింది.

## వైఎస్సార్సీపీ నేతలు ఈసీ దృష్టికి తీసుకెళ్లిన ప్రధానాంశాలు, సాక్ష్యాలు ఇవే:

- **ఓట్ల శాతంలో భారీ వ్యత్యాసం:** ఆంధ్రప్రదేశ్‌లో పోలింగ్ ముగిసే చివరి గంటలో (సాయంత్రం 6 గంటల తర్వాత) అనూహ్యంగా సుమారు 51 లక్షల ఓట్లు పోలయ్యాయని, ఇది తీవ్ర అనుమానాలకు తావిస్తోందని పేర్కొన్నారు.
- **ఈవీఎం బ్యాటరీ చార్జింగ్ మాయాజాలం:** పోలింగ్ ముగిసే సమయానికి కొన్ని ఈవీఎంలలో బ్యాటరీ చార్జింగ్ 40% నుండి 80% వరకు ఉండగా, దాదాపు 40 రోజుల తర్వాత కౌంటింగ్ నాటికి అది 98% నుండి 99% కి పెరగడంపై సాంకేతిక నిపుణుల సమక్షంలో విచారణ జరపాలని డిమాండ్ చేశారు.
- **ఒకే బూత్‌లో ఎంపీ, ఎమ్మెల్యే ఓట్ల తేడాలు:** హిందూపురం నియోజకవర్గంలోని బూత్ నంబర్ 28లో వైఎస్సార్సీపీ ఎంపీ అభ్యర్థికి 472 ఓట్లు వస్తే, అదే పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థికి కేవలం 1 ఓటు మాత్రమే రావడం వంటి అసాధారణ వ్యత్యాసాలను సాక్ష్యంగా చూపారు.
- **రాయచోటి నియోజకవర్గం:** రాయచోటి అసెంబ్లీ స్థానంలో గత చరిత్రకు భిన్నంగా తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా అకస్మాత్తుగా 30,000 ఓట్ల వరకూ పెరగడం అనుమానాస్పదంగా ఉందని తెలిపారు.
- **నియోజకవర్గాల్లో వీవీప్యాట్ (VVPAT)** స్లిప్పులను వెరిఫై చేయాలని, కీలక పోలింగ్ కేంద్రాల సీసీటీవీ ఫుటేజీని పరిశీలించాలని వైయస్సార్ సీపీ కోరింది.

## ఫిర్యాదులు వెనక్కి తీసుకోవాలని అధికారుల ఒత్తిడి

- పోలింగ్ ముగిసిన 21 రోజుల తర్వాత కూడా కొన్ని ఈవీఎంల బ్యాటరీ స్థాయి 99 శాతం చూపడంపై అప్పట్లో వైయస్సార్ సీపీ నాయకులు బెల్లాన చంద్రశేఖర్, బొత్స అప్పలనరసయ్య సందేహాలు వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఉపయోగించిన బ్యాటరీలను పరిశీలించాలని, వీవీప్యాట్ స్లిప్పులను లెక్కించాలని, పోలింగ్ కేంద్రాల సీసీటీవీ దృశ్యాలను అందించాలని వారు కోరారు.
- ఫిర్యాదుదారులు కోరిన పరిశీలనకు బదులుగా కొత్త బ్యాటరీలతో మాక్ పోలింగ్ నిర్వహించేందుకు అధికారులు సిద్ధమయ్యారు.
- కొత్త బ్యాటరీతో సుమారు 1,400 ఓట్ల మాక్ పోలింగ్ నిర్వహించాక బ్యాటరీ స్థాయి 80 శాతానికి తగ్గిందని, అసలు ఎన్నికల సమయంలో 99 శాతం చూపడానికి కారణం వివరించాలని వైయస్సార్ సీపీ నేతలు కోరారు.
- పరిశీలనకు తీసుకొచ్చిన ఈవీఎంలలో ఎన్నికల డేటాను తొలగించామని, వీవీప్యాట్ స్లిప్పులను కాల్చివేశామని అధికారులు చెప్పడంతో నాయకులు షాక్ అయ్యారు.
- ఇప్పటికే ఫిర్యాదులు చేసి, పరిశీలన ఫీజు కూడా చెల్లించినప్పుడు సంబంధిత డేటా, స్లిప్పులను ఎందుకు భద్రపరచలేదని వైయస్సార్ సీపీ అభ్యర్థులు ప్రశ్నించారు.
- బ్యాటరీ స్థాయిపై తమ సందేహాలకు సమాధానం ఇవ్వకుండా మాక్ పోలింగ్‌కే పరిమితం కావడాన్ని బెల్లాన చంద్రశేఖర్ అంగీకరించకపోవడంతో పరిశీలన నిలిచిపోయింది.
- తాము లేవనెత్తిన అంశాలపై సమగ్ర విచారణ జరిపి, ఈవీఎంల పనితీరుపై స్పష్టమైన సమాధానాలు ఇవ్వాలని వైయస్సార్‌సీపీ అభ్యర్థులు డిమాండ్ చేశారు.
- ఈవీఎంల పనితీరుపై ఇచ్చిన ఫిర్యాదులను వెనక్కి తీసుకోవాలని వైయస్సార్‌సీపీ అభ్యర్థులపై అధికారులు ఒత్తిడి తెచ్చారు.
- ఫిర్యాదులను ఉపసంహరించుకుంటే పరిశీలన కోసం చెల్లించిన ఫీజును తిరిగి ఇస్తామని అధికారులు చెప్పినట్లు అప్పట్లో బెల్లాన చంద్రశేఖర్ తదితరులు వెల్లడించారు.

## ఈవీఎం, వీవీ ప్యాట్ల ఓట్లను ఎందుకు లెక్కించరు?



*‘ఒంగోలు నియోజకవర్గం పరిధిలోని 12 బూత్‌లలో ఈవీఎం, వీవీ ప్యాట్ల ఓట్లను లెక్కించాలని ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశాం. కానీ ఈసీ మాక్ పోలింగ్ నిర్వహిస్తామంటోంది. ఈవీఎం ఓట్లను.. వీవీ ప్యాట్ల ఓట్లను ఎందుకు లెక్కించరు? రెండింటినీ ఎందుకు మ్యాచ్ చేయరు?’ అని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మీడియా సమావేశంలో ఈసీని నిలదీశారు. ఈసీ తీరు వల్ల అనుమానాలు మరింత పెరుగుతున్నాయన్నారు. ఈవీఎంలపై తమ పోరాటం కొనసాగుతుందని ఆయన పునరుద్ఘాటించారు. ‘కోర్టులో వైఎస్సార్‌సీపీ వేసిన కేసులు నడుస్తున్నాయి. ఇప్పటికీ మేము అడిగే ప్రాథమిక ప్రశ్న ఒక్కటే.. ఒంగోలు నియోజకవర్గంలోని 12 బూత్‌లలో ఈవీఎంలు.. వీవీప్యాట్ల సంఖ్యను మ్యాచ్ చేయాలని కోరాం. నిజంగానే ఎన్నికల కమిషన్ మనసులో కల్మషం లేకపోతే మ్యాచ్ చేసి చూపించొచ్చు కదా? మా సందేహాలే కాకుండా దేశంలోని అందరి సందేహాలు నివృత్తి అవుతాయి?. కానీ, ఇదే ఈసీ హైకోర్టులో.. సుప్రీంకోర్టు తీర్పును వక్రీకరించేలా వ్యవహరించింది. సుప్రీంకోర్టు ఈవీఎం, వీవీప్యాట్ల నంబర్లను వెరిఫై చేయమని చెప్పలేదని, మాక్ పోలింగ్ మాత్రమే చేయమని చెప్పిందని మాట్లాడుతోంది. ఎన్నికలు అయిపోయిన తర్వాత మాక్ పోల్ చేయడం వల్ల ఏం సాధిస్తాం. ఈవీఎంలోని నంబర్.. వీవీప్యాట్‌లను మ్యాచ్ చేయకపోవడంతోనే అనుమానాలు పెరుగుతున్నాయి. ఆరు నెలలు దాటేస్తే వీవీప్యాట్లపై ఇంక్ పోతుందేమోనని ఎదురు చూస్తున్నారు. ప్రజాస్వామ్యంలో ఇది అన్యాయం. అమెరికా, యూకేతో సహా 90 శాతం అభివృద్ధి చెందిన దేశాల్లో పేపర్ బ్యాలెట్ విధానంలోనే ఎన్నికలు జరుగుతున్నాయి. అందుకే ప్రజాస్వామ్యం అన్నది ప్రబలంగా ఉండటం కాదు.. అది ప్రబలంగా ఉన్నట్టు కనిపించాలి. ప్రజాస్వామ్యంలో విలువలను నిలబెట్టాలి.’ అని జగన్ స్పష్టం చేశారు.*

**- ఈసీని నిలదీసిన వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్**

**18-10-2024**

# ఓట్ల చోరీపై తొలిపోరు వైయస్సార్ సీపీదే..

## సర్ ప్రక్రియలో మోసాలపై వైయస్సార్ సీపీ యుద్ధం

- ఆంధ్రప్రదేశ్‌లో కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (SIR Special Intensive Revision) ప్రక్రియలో అధికార తెలుగుదేశం పార్టీ మరియు కూటమి ప్రభుత్వం భారీ అక్రమాలకు పాల్పడుతోందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ (YSRCP) తీవ్రంగా ఆరోపిస్తోంది. ఈ 'సర్' (SIR) ప్రక్రియకు సంబంధించి వైయస్సార్ సీపీ ప్రధానంగా కింది అభ్యంతరాలను, ఆరోపణలను లేవనెత్తింది:

- **'మై టీడీపీ' (My TDP) యాప్ ద్వారా డేటా సేకరణ: టీడీపీ తమ అధికారిక 'మై టీడీపీ' మొబైల్ అప్లికేషన్ ద్వారా ఓటర్ల కులం, రాజకీయ మొగ్గు వంటి సున్నితమైన వ్యక్తిగత వివరాలను సేకరిస్తోందని వైయస్సార్ సీపీ ఆరోపించింది. చట్టబద్ధమైన ఓటర్ల సవరణ ప్రక్రియలో ఇలాంటి వ్యక్తిగత సమాచారాన్ని సేకరించకూడదని పేర్కొంది.**

- ప్రతిపక్ష ఓటర్ల తొలగింపు కుట్ర: సేకరించిన డేటా ఆధారంగా రాజకీయ ప్రొఫైలింగ్ చేస్తూ, వైయస్సార్ సీపీ మద్దతుదారులు మరియు తటస్థంగా ఉండే ఓటర్ల పేర్లను జాబితా నుండి ఏకపక్షంగా తొలగించడానికి అధికార పార్టీ కుట్ర పన్నుతోందని ఆరోపించింది.

- **అధికారిక యంత్రాంగం దుర్వినియోగం & రాజకీయ జోక్యం: బూత్ లెవెల్ ఆఫీసర్ల (BLO) పై అధికార పార్టీ నాయకులు తీవ్ర ఒత్తిడి తెస్తున్నారని, నిబంధనలకు విరుద్ధంగా అధికారులు, మంత్రులు BLOలతో క్లోజ్డ్ డోర్ సమావేశాలు నిర్వహిస్తున్నారని ఆరోపించింది. అధికార పార్టీకి చెందిన బూత్ లెవెల్ ఏజెంట్లు (BLA) అధికారుల నుండి ఎన్యూమరేషన్ ఫారాలను బల్క్‌గా తీసుకుని ఓటర్లకు పంచుతున్నారని తప్పుపట్టింది.**

- పాత జాబితాల వినియోగంపై అభ్యంతరం: ఈ సవరణ ప్రక్రియ కోసం ఎంపిక చేసిన 2002 నాటి ఓటర్ల జాబితాలో అనేక తప్పులు ఉన్నాయని, కనీసం అప్పటి ఎమ్మెల్యే పేరు కూడా అందులో సరిగ్గా లేదని, అలాంటి తప్పుల తడక జాబితాను ప్రామాణికంగా తీసుకోవడం అభ్యంతరకరమని పేర్కొంది.

- **పారదర్శకత లోపించడం: ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలు ఇచ్చే విషయంలో ఏకరూపత లేదని, కొన్ని చోట్ల రశీదుగా ఒక ఫారం ఇచ్చి మళ్లీ రెండింటినీ వెనక్కి తీసుకుంటున్నారని, దీనివల్ల ఓటర్ల వద్ద ఎలాంటి ఆధారాలు మిగలడం లేదని ఆరోపించింది.**

- ఈ అక్రమాలపై వైయస్సార్ సీపీ నేతలు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి (CEO), అలాగే కేంద్ర ఎన్నికల సంఘానికి (ECI) లిఖితపూర్వకంగా ఫిర్యాదులు చేశారు. ఈ ప్రక్రియ పూర్తయి, తుది ఓటర్ల జాబితా వచ్చేంతవరకు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకూడదని డిమాండ్ చేస్తూ కోర్టులను కూడా ఆశ్రయించారు.

## వైయస్సార్ సీపీ డిమాండ్లు

- బూత్‌వారీ వివరాలు ఇవ్వాలి: కొత్తగా చేర్చిన, తొలగించిన, బదిలీ చేసిన ఓటర్ల వివరాలను నియోజకవర్గం-బూత్‌వారీగా వెల్లడించాలి.
- డౌన్‌లోడ్ లింకులతో సరిపెట్టవద్దు: ఓటర్ల జాబితాలో మార్పులను పరిశీలించేందుకు అధికారిక సమగ్ర నివేదిక ఇవ్వాలి.
- తొలగింపు నోటీసుల లెక్కలు వెల్లడించాలి: ఎంతమందికి నోటీసులు ఇచ్చారు, ఎన్నింటిని పరిష్కరించారు, చివరకు ఎన్ని పేర్లు తొలగించారో స్పష్టం చేయాలి.
- అర్హుల ఓట్లు తొలగించవద్దు: జాబితా సవరణలో అర్హులైన పౌరులు ఓటు హక్కు కోల్పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.
- అనుమానిత నకిలీ నమోదులను పరిశీలించాలి: పార్టీ ఇప్పటికే సమర్పించిన అనుమానిత ఓటర్ల వివరాలపై విచారణ జరపాలి.
- రాష్ట్రాల మధ్య డూప్లికేట్ నమోదులను గుర్తించాలి: రాష్ట్రంలోనూ, ఇతర రాష్ట్రాల్లోనూ ఒకే వ్యక్తి పేరుతో ఉన్న నమోదులను పరిశీలించి, ఒక్కరికి ఒక్క చెల్లుబాటయ్యే ఓటరు నమోదు ఉండేలా చూడాలి. మరణించినవారిగా గుర్తించిన నమోదుల వివరాలు ఇవ్వాలి: సర్‌లో మరణించిన ఓటర్లుగా నమోదు చేసిన వివరాలను కూడా బూత్‌వారీ నివేదికలో చేర్చాలి.
- బూత్‌ల మధ్య బదిలీలకు ప్రమాణాలు వెల్లడించాలి: ఇంటి నంబరు, భౌగోళిక ప్రాంతం, వరుస సంఖ్యల ఆధారంగా ఓటర్లను ఎలా మార్చారో వివరించాలి.
- ఒకే కుటుంబాన్ని వేర్వేరు బూత్‌లకు విడగొట్టవద్దు: ఒకే చిరునామాలో నివసించే కుటుంబ సభ్యులకు సాధ్యమైనంతవరకు ఒకే పోలింగ్ కేంద్రం కేటాయించాలి.
- బూత్‌ల పునర్వ్యవస్థీకరణలో పారదర్శకత ఉండాలి: సవరించిన జాబితా ఆధారంగా బూత్‌లను సమీక్షించి, కొత్త కేంద్రాలు, బూత్ మ్యాపింగ్, ఓటర్ల బదిలీలు, బీఎల్‌వోల పేర్లు-సంప్రదింపు వివరాలను పార్టీలకు అందించాలి.

### ఈవీఎంల పరిశీలనకు బదులు మాక్ పోలింగ్ నాటకం (19-08-2024)

ఒంగోలు నియోజకవర్గంలో ఈవీఎంల పనితీరుపై అనుమానాలను నివృత్తి చేయాలని వైయస్సార్ సీపీ ఎన్నికల కమిషన్‌ను కోరింది. 12 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ఈవీఎంలు, వీవీప్యాట్ స్లిప్పులను సరిపోల్చాలని విజ్ఞప్తి చేసింది. అయితే అధికారులు డమ్మీ బ్యాలెట్లతో మాక్ పోలింగ్‌కు సిద్ధమవడంతో వైయస్సార్‌సీపీ అభ్యంతరం తెలిపింది. దీంతో ఆ ప్రక్రియ నిలిచిపోయింది. ఈవీఎంల పరిశీలనకు సంబంధించిన సాంకేతిక విధివిధానాల పూర్తి వివరాలను సమర్పించాలని హైకోర్టు ఎన్నికల కమిషన్‌ను ఆదేశించింది. అభ్యర్థుల సందేహాలను పరిష్కరించి, ఎన్నికల ప్రక్రియపై నమ్మకం కల్పించాల్సిన బాధ్యత ఈసీదేనని వైయస్సార్సీపీ స్పష్టం చేసింది.

### ఈవీఎం బ్యాటరీ స్థాయిపై ప్రశ్నలు.. పరిశీలన విధానంపై అభ్యంతరాలు (26-08-2024)

విజయనగరం జిల్లాలో ఈవీఎంలు, వీవీప్యాట్ స్లిప్పులను సరిపోల్చాలని వైయస్సార్‌సీపీ నేతలు బెల్లాన చంద్రశేఖర్, బొత్స అప్పలనరసయ్య కోరారు. పోలింగ్ జరిగిన 21 రోజుల తర్వాత కూడా బ్యాటరీ స్థాయి 99 శాతం చూపడంపై వివరణ అడిగారు. అయితే పరిశీలన సమయంలో పాత బ్యాటరీని తొలగించి, కొత్త బ్యాటరీతో మాక్ పోలింగ్ నిర్వహించారు. పార్టీ గుర్తులకు బదులుగా ఇతర గుర్తులను లోడ్ చేయడం, వీవీప్యాట్‌ను ఉపయోగించకపోవడంపైనా వారు అభ్యంతరం వ్యక్తం చేశారు. పోలింగ్ రోజు పరిస్థితులకు అనుగుణంగా పరీక్షిస్తేనే తమ సందేహాలకు సమాధానం లభిస్తుందని స్పష్టం చేశారు. పరీక్షల్లో ఉపయోగించిన బ్యాటరీ స్థాయిని ఎప్పటికప్పుడు అధికారికంగా నమోదు చేయాలని కలెక్టర్‌ను కోరారు.

### ఈవీఎంల ట్రంక్ పెట్టె తాళం కోసం గంటల నిరీక్షణ (26-08-2024)

విజయనగరం జిల్లా నెల్లిమర్ల ఈవీఎంల గోదాంలో తనిఖీలకు వచ్చిన అధికారులకు ట్రంక్ పెట్టె తాళం చెవి అందుబాటులో లేకపోవడంతో ప్రక్రియ ఆలస్యమైంది. గది తాళం తెరిచినా, ఈవీఎంలు భద్రపరిచిన పెట్టెను తెరిచేందుకు గంటల తరబడి నిరీక్షించాల్సి వచ్చింది. జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారులు, ఇంజినీర్ల బృందం అక్కడే వేచి ఉన్నారు. పెట్టె తాళాన్ని పగలగొట్టేందుకు అధికారులు సిద్ధపడగా, ఫిర్యాదుదారుల తరఫున హాజరైన ప్రతినిధి అభ్యంతరం తెలిపారు. చివరకు మధ్యాహ్నం ఒంటిగంటకు తాళం తెరిచి మాక్ పోలింగ్ ప్రారంభించగా, ప్రక్రియ అర్ధరాత్రి వరకు కొనసాగింది. తాళం చెవి నిర్వహణలో ఈ పరిస్థితి తలెత్తడం ఈవీఎంల భద్రత, తనిఖీల ఏర్పాట్లపై ప్రశ్నలకు దారితీసింది.

### సాయంత్రం 6 దాటాక 51 లక్షల ఓట్లా? లోక్ సభలో ప్రశ్నించిన ఎంపీ మిధున్ రెడ్డి (9-12-2025)

ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో సాయంత్రం ఆరు గంటల తర్వాత సుమారు 51 లక్షల ఓట్లు నమోదయ్యాయని వైయస్సార్‌సీపీ ఎంపీ మిథున్‌రెడ్డి లోక్‌సభలో ప్రశ్నించారు. గత ఎన్నికల్లో ఎప్పుడూ ఈ స్థాయిలో జరగలేదని పేర్కొంటూ, దీనిపై స్పష్టత ఇవ్వాలని కోరారు. విజయనగరంలో పోలింగ్ రోజు 60 శాతంగా ఉన్న ఈవీఎం బ్యాటరీ చార్జింగ్ కౌంటింగ్ నాటికి 99 శాతంగా ఎలా కనిపించిందని నిలదీశారు. వీవీప్యాట్ స్లిప్పులను లెక్కించాలని కోరితే వాటిని తగలబెట్టామని, ధ్వంసం చేశామని సమాధానాలు ఇచ్చారని సభ దృష్టికి తీసుకెళ్లారు. అనుమానాలు ఉన్న ఈవీఎంలను కాకుండా వేరే యంత్రాలతో మాక్ పోలింగ్ నిర్వహించారని అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రజల సందేహాలను నివృత్తి చేసేందుకు బ్యాలెట్ పేపర్ విధానాన్ని పునరుద్ధరించాలని, ప్రతి పోలింగ్ బూత్‌లో వెబ్‌కాస్టింగ్‌ను రాజకీయ పార్టీలకు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు.

### 27 ఆగస్టు 2024 - రాష్ట్ర సీఈఓకు: బూత్‌వారీ ఫలితాలు, పోలింగ్ గణాంకాలు ఇవ్వాలని వినతి

అంబటి రాంబాబు, మేరుగ నాగార్జున, లేళ్ల అప్పిరెడ్డి తదితరులు సీఈఓ వివేక్ యాదవ్‌ను కలిసి, 2024 ఎన్నికల బూత్‌వారీ ఫలితాలతో కూడిన ఫారం-20లను ప్రచురించాలని కోరారు. మే 13న రాత్రి 8 గంటలకు, 11.45కు ప్రకటించిన పోలింగ్ శాతాలు, అనంతరం సవరించిన గణాంకాలపై నియోజకవర్గాలవారీ వివరాలు ఇవ్వాలని; పోలింగ్ నిర్ణీత సమయం దాటిన తర్వాత నమోదైన ఓట్ల లెక్కలు వెల్లడించాలని విజ్ఞప్తి చేశారు.

### 17 ఫిబ్రవరి 2025 - రాష్ట్ర ఎన్నికల సంఘానికి: మునిసిపల్ ఎన్నికల్లో హింసపై ఫిర్యాదు

తాటిపర్తి చంద్రశేఖర్, లేళ్ల అప్పిరెడ్డి, మల్లాది విష్ణు, దేవినేని అవినాష్ తదితరులు ఎస్ఈసీ నీలం సాహ్నిని కలిశారు. తుని, పిడుగురాళ్ల, పాలకొండలో ప్రజాప్రతినిధులపై బెదిరింపులు, దాడుల అంశాలను వివరించి, పిడుగురాళ్ల ఎన్నికను రద్దు చేయాలని, స్వేచ్ఛాయుత ఎన్నికలకు చర్యలు తీసుకోవాలని కోరారు.

### 3 జులై 2025 - కేంద్ర ఎన్నికల సంఘానికి: 2024 ఎన్నికల నిర్వహణపై వినతిపత్రం

వైవీ సుబ్బారెడ్డి, పి.మిథున్‌రెడ్డి, బెల్లాన చంద్రశేఖర్ ఢిల్లీలో ఈసీఐని కలిసి, ఈవీఎంల పనితీరు, పోలింగ్ శాతం పెరుగుదల, ఒకే బూత్‌లో అసెంబ్లీ-లోక్‌సభ అభ్యర్థులకు నమోదైన ఓట్ల వ్యత్యాసాలపై పరిశీలన కోరారు. వీవీప్యాట్ స్లిప్పుల తనిఖీ, సీసీటీవీ దృశ్యాలు, బ్యాలెట్ పేపర్ విధానంతోపాటు బిహార్ తరహాలో ఏపీలోనూ ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ చేపట్టాలని కోరారు. ఈ సమావేశం తేదీని ఈసీఐ అధికారిక జాబితా కూడా నిర్ధారిస్తుంది.

### 29 జూన్ 2026 - రాష్ట్ర సీఈఓకు: నెల్లూరు ఈఆర్వోను ఎన్నికల విధుల నుంచి తప్పించాలని లేఖ

నెల్లూరు నగర ఈఆర్వో వై.ఓ.నందన్ టీడీపీ బూత్ ఏజెంట్ల టెలికాన్ఫరెన్స్‌లో పాల్గొని, సర్ ప్రక్రియలో 'మై టీడీపీ' యాప్ వినియోగాన్ని ప్రోత్సహించారని అప్పిరెడ్డి ఫిర్యాదు చేశారు. ఆడియో రికార్డులను సమర్పించి, విచారణ పూర్తయ్యే వరకు ఆయనను ఎన్నికల బాధ్యతల నుంచి తప్పించాలని, యాప్ వినియోగంపై రాష్ట్రవ్యాప్త విచారణ జరపాలని కోరారు.

### 2 జులై 2026 - రాష్ట్ర సీఈఓకు; కేంద్ర సీఈసీకి ప్రతితో: సర్ గడువు పొడిగించాలని లేఖ

ఎన్యూమరేషన్ ఫారాలు అందించకుండానే పంపిణీ చేసినట్లు చూపుతున్నారన్న ఫిర్యాదులు, డిజిటలైజేషన్‌లో వెనుకబాటును అప్పిరెడ్డి ప్రస్తావించారు. అధిక పంపిణీ శాతం చూపిన ప్రాంతాల్లో నమూనా తనిఖీలు నిర్వహించాలని, జులై 14తో ముగియనున్న గడువును నెలరోజులు పొడిగించాలని కోరారు. జులై 3న ప్రచురితమైన ప్రకటనలో 'గురువారం లేఖ రాశారు' అని ఉండటంతో సమర్పణ తేదీ జులై 2గా గుర్తించవచ్చు. YSR Congress Party

### 21 జులై 2026 - కేంద్ర ఎన్నికల సంఘం, రాష్ట్ర సీఈఓకు: బూత్‌ల పునర్వ్యవస్థీకరణ–ఓటర్ మ్యాపింగ్‌పై వినతి

సర్ పూర్తికాకముందే పోలింగ్ కేంద్రాల పునర్వ్యవస్థీకరణ చేపడితే ఓటర్ మ్యాపింగ్, ఇంటింటి పరిశీలన, అభ్యంతరాల పరిష్కారంలో గందరగోళం ఏర్పడుతుందని అప్పిరెడ్డి పేర్కొన్నారు. తుది జాబితా వెలువడే వరకు బూత్‌ల పునర్వ్యవస్థీకరణ వాయిదా వేయాలని, అర్హులను 'నాన్ మ్యాప్డ్'గా గుర్తించడం, నివాస ఆధారాలు లేకుండా ఇతరులను మ్యాప్ చేయడంపై పరిశీలన జరపాలని కోరారు. YSR Congress Party

### 21 జులై 2026 - ఎన్నికల అధికారులకు: అంతర్రాష్ట్ర డూప్లికేట్ ఓటరు నమోదులపై వివరాలు

ఇదే తేదీన ఇచ్చిన వినతుల్లో కుప్పం సహా పలు నియోజకవర్గాల్లో అనుమానిత బహుళ ఓటరు నమోదుల వివరాలను పార్టీ సమర్పించింది. కుప్పంలో 36,388 అనుమానిత డూప్లికేట్/బహుళ నమోదులు గుర్తించినట్లు పార్టీ పేర్కొని, వాటిని అధికారికంగా పరిశీలించాలని కోరింది; ఈ సంఖ్యను నిర్ధారిత నకిలీ ఓట్ల సంఖ్యగా పేర్కొనకూడదు.

### 29 జులై 2026 - కేంద్ర ఎన్నికల సంఘం, రాష్ట్ర సీఈఓకు: డూప్లికేట్ నమోదులపై తదుపరి లేఖలు

జులై 21న సమర్పించిన వివరాలపై తీసుకున్న చర్యల నివేదిక ఇవ్వాలని, మొత్తం 175 నియోజకవర్గాల్లో బూత్‌వారీ-ఎపిక్ నంబరువారీ పరిశీలన జరపాలని అప్పిరెడ్డి కోరారు. గైర్హాజరు, బదిలీ, మరణించిన/డూప్లికేట్ ఓటర్ల జాబితాలను పార్టీలకు అందించాలని, కేవలం సాఫ్ట్‌వేర్ సరిపోలిక ఆధారంగా అర్హుల పేర్లు తొలగించవద్దని పేర్కొన్నారు.

### 19 ఆగస్టు 2026 - రాష్ట్ర ఎన్నికల సంఘానికి: సర్ పూర్తయ్యాకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని వినతి

అప్పిరెడ్డి నేతృత్వంలోని ఎమ్మెల్సీల బృందం ఎస్ఈసీ అనిల్ చంద్ర పునేఠాను కలిసి వినతిపత్రం సమర్పించింది. సర్ తుది జాబితా అక్టోబర్ 3న రావాల్సి ఉండగా, సెప్టెంబర్ 3కే వార్డులవారీ మునిసిపల్ ఓటర్ల జాబితాలు సిద్ధం చేయాలన్న షెడ్యూల్‌పై అభ్యంతరం తెలిపి, అర్హుల పునరుద్ధరణ-అభ్యంతరాల పరిష్కారం పూర్తయ్యాకే జాబితాలు రూపొందించాలని కోరింది.

### 11 సెప్టెంబర్ 2026 - రాష్ట్ర సీఈఓకు: సర్ మార్పుల సమగ్ర వివరాలు కోరుతూ లేఖ

కొత్తగా చేర్చిన, తొలగించిన, బదిలీ చేసిన, మరణించినవారిగా గుర్తించిన ఓటర్ల వివరాలను బూత్, నియోజకవర్గాలవారీగా ఇవ్వాలని అప్పిరెడ్డి కోరారు. నోటీసులు, పరిష్కరించిన కేసులు, తుది తొలగింపుల సంఖ్యలతోపాటు బూత్‌ల మార్పు ప్రమాణాలు, బీఎల్‌వోల వివరాలు వెల్లడించాలని విజ్ఞప్తి చేశారు.

# నానా పటేకర్ మృతి పట్ల వైయస్ జగన్ దిగ్భ్రాంతి



తాడేపల్లి: ప్రముఖ సినీ నటుడు నానా పటేకర్ మృతిపై వైయస్ఆర్‌సీపీ అధినేత వైయస్ జగన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. భారతీయ సినీ పరిశ్రమకు ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని ప్రశంసలు కురిపించారు. వైయస్ జగన్ తాజాగా ఎక్స్ వేదికగా.. 'నానా పటేకర్ మరణవార్త తీవ్రంగా కలచివేసింది. భారతీయ సినీ పరిశ్రమకు ఆయన అందించిన సేవలు చిరస్మరణీయం. విభిన్న పాత్రల్లో, విలక్షణ నటనతో ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేశారు. నానాపటేకర్ కుటుంబ సభ్యులు, స్నేహితులు, అభిమానులకు నా ప్రగాఢ సానుభూతి. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను' అని వైయస్ జగన్ ట్వీట్ చేశారు.

# నిబంధనలకు విరుద్ధంగా నెల్లూరు కార్పొరేషన్ కమిషనర్ నియామకం

- ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి అభ్యంతరం



నెల్లూరు: నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్‌గా నిబంధనలకు విరుద్ధంగా అర్హత లేని అధికారిని నియమించారని ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. మంత్రి నారాయణ ఆదేశాల మేరకే నందన్‌ను ఎఫ్‌ఏసీ ఇన్‌చార్జి కమిషనర్‌గా కొనసాగిస్తున్నారని విమర్శించారు. సుమారు 8 లక్షల జనాభా, రూ.150 కోట్ల బడ్జెట్ కలిగిన నెల్లూరు కార్పొరేషన్‌కు జనాభా ప్రాతిపదికన ఏడీఎంఏ స్థాయి అధికారిని నియమించాల్సి ఉండగా, గ్రేడ్-1 అర్హత కలిగిన అధికారికి బాధ్యతలు అప్పగించడం నిబంధనలకు విరుద్ధమని అన్నారు. 19 నెలలుగా ఇన్‌చార్జి కమిషనర్‌గానే కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. మంత్రి నారాయణ సొంత నియోజకవర్గమైన నెల్లూరు కార్పొరేషన్‌కు ఒక్క ఐఏఎస్ అధికారిని కూడా నియమించలేకపోయారా అని చంద్రశేఖర్‌రెడ్డి ప్రశ్నించారు. కార్పొరేషన్ బడ్జెట్‌ను అడ్డగోలుగా వినియోగిస్తున్నారని, చెత్త నిర్వహణ, స్వీపింగ్ మిషన్లు, చెట్ల నిర్వహణ, రంగులు, విఆర్‌సీ స్కూల్ బస్సులు తదితర కాంట్రాక్టుల్లో అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపించారు. మంత్రి ఆదేశాలతోనే నిధుల దుర్వినియోగం జరుగుతోందని విమర్శించారు. నెల్లూరు బిట్-2లో పంట కాలువను నారాయణ ఎడ్యుకేషన్‌లో కలుపుకున్నారని, తాజాగా సర్వే నంబర్ 650లో పంట కాలువకు చెందిన సుమారు అర ఎకరం భూమిని కేటాయించే ప్రయత్నం జరిగిందని చంద్రశేఖర్‌రెడ్డి ఆరోపించారు. ఆ స్థలంలో టీడీపీ కార్యాలయం నిర్మాణానికి కేటాయించాలని కలెక్టర్‌కు లేఖ రాసిన పరిస్థితి ఉందన్నారు. ఇసుక, గ్రావెల్, అక్రమ మద్యం, రేషన్ బియ్యం తదితర అంశాల్లో మాఫియాలు ఏర్పాటు చేసి దోపిడీకి పాల్పడుతున్నారని ఆరోపించిన ఆయన.. ఈ వ్యవహారాలపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

# స్థానిక ఎన్నికల అభ్యర్థులకు ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడం లేదు

- అవసరమైన పత్రాలు జారీ చేయాలని కలెక్టర్‌కు వైయస్ఆర్‌సీపీ నేతల ఫిర్యాదు



గుంటూరు: స్థానిక సంస్థల ఎన్నికల్లో వైయస్ఆర్‌సీపీ తరపున పోటీ చేయాలనుకుంటున్న అభ్యర్థులకు కుల ధ్రువీకరణ పత్రాలు, ఎన్‌ఓసీ సర్టిఫికెట్లతో పాటు అవసరమైన ఇతర పత్రాలను అధికారులు జారీ చేయడం లేదని వైయస్ఆర్‌సీపీ నాయకులు గుంటూరు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. గుంటూరు జిల్లా వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడు అంబటి రాంబాబు ఆధ్వర్యంలో నాయకులు కలెక్టర్‌ను కలిసి సమస్యను వివరించారు. అభ్యర్థులు అవసరమైన ధ్రువీకరణ పత్రాలు, ఎన్‌ఓసీల కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ వాటిని అందించడంలో అధికారులు జాప్యం చేస్తున్నారని నాయకులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే అభ్యర్థులకు అవసరమైన పత్రాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్తలు నూరి ఫాతిమా, అంబటి మురళీకృష్ణ, అన్నాబత్తుని శివకుమార్, వేణుగోపాల్‌రెడ్డి, డైమండ్ బాబు, ఎమ్మెల్సీ చంద్రగిరి యేసురత్నం తదితరులు పాల్గొన్నారు.

# లోకేష్ పీఆర్ స్టంట్ బయటపడింది

- లోకేష్ తన కుమారుడిని ప్రభుత్వ పాఠశాలలో ఎందుకు చేర్చలేదో చెప్పాలి
- వైయస్ఆర్‌సీపీ అధికార ప్రతినిధి మార్గాని భరత్



తూర్పుగోదావరి: రాష్ట్ర విద్యా వ్యవస్థపై గొప్పగా మాట్లాడుతున్న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్.. తన కుమారుడిని ప్రభుత్వ పాఠశాలలో ఎందుకు చదివించడం లేదో సమాధానం చెప్పాలని మాజీ ఎంపీ మార్గాని భరత్ ప్రశ్నించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రచారం వాస్తవాలకు భిన్నంగా ఉందని ఆయన విమర్శించారు. రెండున్నరేళ్ల పాలనలో ఎన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేశారో, ఎన్ని పాఠశాలలు మూతపడ్డాయో ప్రభుత్వం వెల్లడించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో పేదలకు ఇచ్చిన పట్టాలపై టీడీపీ నేతలు అప్పట్లో అనేక ఆరోపణలు చేశారని, అవి దొంగ పట్టాలైతే వాటిని జారీ చేసిన అధికారులపై, సంబంధిత ప్రభుత్వ శాఖలపై ఎందుకు చర్యలు తీసుకోలేదని భరత్ ప్రశ్నించారు. రెండున్నరేళ్లుగా అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్క పట్టా కూడా ఎందుకు ఇవ్వలేకపోయిందో చెప్పాలని డిమాండ్ చేశారు. గతంలో ఇచ్చిన పట్టాలను సరెండర్ చేసుకునేందుకు ఇప్పుడు సెల్ఫ్ డిక్లరేషన్ పత్రాలు తీసుకోవడంపై కూడా స్పష్టత ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలు, పేదల ఇళ్ల స్థలాల విషయంలో ప్రజలను మభ్యపెట్టకుండా ప్రభుత్వం వాస్తవాలను వెల్లడించాలని మార్గాని భరత్ కోరారు.

# బీసీల హక్కుల కోసం 'బీసీ గర్జన'కు సన్నద్ధం

- ఉత్తరాంధ్ర జిల్లాల బీసీ నాయకుల ఆత్మీయ సమావేశం
- 34 శాతం రిజర్వేషన్లపై కూటమి ప్రభుత్వ వైఖరిపై చర్చ




విశాఖపట్నం: 'వెన్నుపోటు పార్టీ వంచనపై బీసీ గర్జన' పేరుతో వైయస్ఆర్‌సీపీ ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర జిల్లాల బీసీ నాయకుల ఆత్మీయ సమావేశం విశాఖపట్నంలో నిర్వహించారు. పార్టీ అధినేత వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి, మాజీ మంత్రి, రీజనల్ కోఆర్డినేటర్, శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ఆదేశాల మేరకు అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు, పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ అధ్యక్షతన సమావేశం జరిగింది. సమావేశంలో 34 శాతం బీసీ రిజర్వేషన్లు, బీసీలకు ఇచ్చిన ఎన్నికల హామీలు, బీసీ నేతలపై జరుగుతున్న దాడులు, స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ల అంశాలపై చర్చించారు.

బొడ్డేడ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మాజీ మంత్రులు ధర్మాన ప్రసాదరావు, చెల్లుబోయిన వేణు, తమ్మినేని సీతారాం, సీదిరి అప్పలరాజు, ధర్మాన కృష్ణదాస్, బూడి ముత్యాలనాయుడు, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ తదితర ఉత్తరాంధ్ర జిల్లాల బీసీ నాయకులు పాల్గొన్నారు.

## బీసీలకు న్యాయం చేసింది వైయస్ఆర్‌సీపీయే: ధర్మాన ప్రసాదరావు

బీసీల పార్టీగా టీడీపీ ప్రచారం చేసుకుంటున్నప్పటికీ.. బీసీలకు ఆ పార్టీ చేసిందేమీ లేదని మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. బీసీలకు వైయస్ఆర్‌సీపీ చేసిన మేలు, టీడీపీ చేసిన మోసాన్ని ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. పేదల విద్య, వైద్యం కోసం వైయస్ రాజశేఖర్‌రెడ్డి, వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేశారని పేర్కొన్నారు. రాష్ట్రంలో వేలాది ఎకరాల భూమిని కొంతమంది వ్యక్తుల చేతుల్లో పెడుతున్నారని, విశాఖ నగరంలో భూములు ఎవరికి ఇచ్చారో ప్రభుత్వం వెల్లడించాలని ధర్మాన ప్రసాదరావు ప్రశ్నించారు. లక్షల కోట్ల రూపాయల అప్పులు ఎవరి ఖాతాల్లోకి వెళ్తున్నాయో చెప్పాలని డిమాండ్ చేశారు.

## చంద్రబాబు బీసీలపై కపట ప్రేమ చూపిస్తున్నారు: చెల్లుబోయిన వేణు

బీసీలపై చంద్రబాబు కపట ప్రేమ చూపిస్తున్నారని మాజీ మంత్రి చెల్లుబోయిన వేణు విమర్శించారు. బీసీలను చంద్రబాబు విస్మరించారని, 2024 ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత బీసీ వర్గానికి డిప్యూటీ సీఎం పదవి కూడా ఇవ్వలేదని అన్నారు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు 24 శాతానికి పడిపోవడానికి చంద్రబాబే కారణమని ఆరోపించారు. తప్పు చేసి ఆ నెపాన్ని వైయస్ జగన్‌పై నెట్టే ప్రయత్నం చేస్తున్నారని చెల్లుబోయిన వేణు విమర్శించారు. 34 శాతం రిజర్వేషన్లు నిలబడవని తెలిసినా చంద్రబాబు డ్రామాలు ఆడుతున్నారని అన్నారు. ఎన్నికల్లో బీసీలకు 100 సీట్లు ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేశారని, మార్కెట్ కమిటీ చైర్మన్ పదవుల్లో రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పి మాట తప్పారని విమర్శించారు.

## త్వరలో వైయస్ఆర్‌సీపీ బీసీ గర్జన సభ: రమేష్ యాదవ్

త్వరలో వైయస్ఆర్‌సీపీ ఆధ్వర్యంలో బీసీ గర్జన సభ నిర్వహించనున్నట్లు ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ తెలిపారు. చెల్లని జీవోలు ఇచ్చి బీసీలను కూటమి ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు. బీసీ నాయకులతో పాలాభిషేకాలు చేయించి రాజకీయ డ్రామాలు నిర్వహించారని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వైయస్ఆర్‌సీపీ 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే.. టీడీపీ కోర్టుల్లో కేసులు వేసి అడ్డుకుందని రమేష్ యాదవ్ ఆరోపించారు. బీసీల హక్కులు, రిజర్వేషన్ల పరిరక్షణ కోసం పార్టీ తరపున పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు.

## వైయస్ జగన్ దృష్టిలో బీసీ అంటే 'బ్యాక్‌బోన్ క్లాసెస్' : బొత్స



వైయస్ జగన్ దృష్టిలో బీసీ అంటే బ్యాక్‌బోన్ క్లాసెస్ అని వైయస్ఆర్‌సీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. ప్రచార ఆర్భాటం తప్ప బీసీలకు టీడీపీ చేసిందేమీ లేదని విమర్శించారు. బీసీలకు మేలు చేయడంలో చంద్రబాబు పాలనకు, వైయస్ జగన్ పాలనకు చాలా తేడా ఉందన్నారు. బీసీలను సమాజంలో తలెత్తుకుని నిలబడేలా వైయస్ జగన్ చేశారని పేర్కొన్నారు. టీడీపీ నేతలు చంద్రబాబు మోసాన్ని ఎందుకు నిలదీయడం లేదని బొత్స ప్రశ్నించారు. పుట్టిన ప్రాంతానికి, కులానికి న్యాయం చేయాలని టీడీపీ బీసీ నేతలు ఎందుకు అడగడం లేదని ప్రశ్నించారు. టీడీపీ నేతలు నోరు మెదపకుండా కూర్చున్నారని విమర్శించారు. బీసీలకు రాజ్యసభ, ఎమ్మెల్సీ పదవులు కల్పించడంతో పాటు పార్టీ కమిటీల్లోనూ వారికి ప్రాధాన్యత ఇచ్చారని వివరించారు.

# అడ్వకేట్ ప్రొటెక్షన్ బిల్లును వెంటనే అమలు చేయాలి

- **న్యాయవాదుల దీక్షకు వైయస్ఆర్‌సీపీ నేత వడ్డి రఘురాం సంఘీభావం**




**తాడేపల్లిగూడెం:** అడ్వకేట్ ప్రొటెక్షన్ బిల్లు కోసం న్యాయవాదులు ఆందోళన చేస్తున్న పరిస్థితిని ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలని వైయస్ఆర్‌సీపీ తాడేపల్లిగూడెం నియోజకవర్గ కోఆర్డినేటర్ వడ్డి రఘురాం డిమాండ్ చేశారు. న్యాయవాదులకు ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకోవాలని, అడ్వకేట్ ప్రొటెక్షన్ బిల్లును వెంటనే ఆమోదించి అమలు చేయాలని కోరారు. న్యాయవాదులపై దాడులు జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. రాష్ట్రంలోని ప్రతి న్యాయవాదికి సమానమైన రక్షణ, గౌరవం, సంక్షేమం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని వడ్డి రఘురాం అన్నారు. న్యాయవాదులు తమ భద్రత, సంక్షేమం కోసం రోడ్డెక్కి ఆందోళన చేయాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందో ప్రభుత్వం సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. న్యాయవాదుల విషయంలో ఎలాంటి వివక్ష లేకుండా అందరికీ సమాన రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వ హయాంలో న్యాయవాదుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చామని వడ్డి రఘురాం తెలిపారు. డాక్టర్ వైయస్ఆర్ లా నేస్తం పథకం ద్వారా జూనియర్ న్యాయవాదులకు నెలకు రూ.5 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించామని, లా నేస్తం కింద రూ.49.51 కోట్ల మేర సహాయం చేసినట్లు పేర్కొన్నారు. న్యాయవాదుల సంక్షేమం కోసం రూ.100 కోట్ల అడ్వకేట్స్ వెల్ఫేర్ ట్రస్ట్ కార్పస్‌ను ఏర్పాటు చేశామని, కోవిడ్ సమయంలోనూ సంక్షేమ నిధి ద్వారా న్యాయవాదులకు ఆర్థిక సహాయం అందించామని తెలిపారు.

న్యాయవాదుల సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే మరింత ఆందోళనకు దారితీస్తుందని వడ్డి రఘురాం అన్నారు. అడ్వకేట్ ప్రొటెక్షన్ బిల్లును తక్షణమే ఆమోదించి అమలు చేయాలని, న్యాయవాదుల హక్కులు, భద్రత, సంక్షేమం కోసం వారు చేస్తున్న పోరాటానికి వైయస్ఆర్‌సీపీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

# వైయస్ఆర్‌సీపీలో నూతన నియామకాలు

**తాడేపల్లి:** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో పదవుల భర్తీలో భాగంగా పలు నియామకాలను పార్టీ అధినేత, మాజీ సీఎం వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టారు. ఆయన ఆదేశాల మేరకు వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. కర్నూలు, నంద్యాల జిల్లాల కోఆర్డినేటరుగా భూమన కరుణాకరరెడ్డి, చిత్తూరు జిల్లా పార్టీ అధ్యక్షుడిగా ఎన్.వెంకటగౌడ, తిరుపతి జిల్లా అధ్యక్షుడిగా భూమన అభినయరెడ్డి నియమితులయ్యారు. పార్టీ సీఈసీ సభ్యునిగా రంగాలి జగన్నాథం (విశాఖపట్నం నార్త్), ఎస్ఈసీ సభ్యులుగా పరిస వెంకటనారాయణ (విశాఖపట్నం ఈస్ట్), గుండుబోగుల నాగేశ్వరరావు (తాడేపల్లిగూడెం), సమంతలపూడి బాలసూర్యనారాయణ రాజు (పోలవరం), ఓ.ఎం.పి మధుసూదన్ రావు (చిత్తూరు) నియమితులయ్యారు.

**పత్రికా ప్రకటన**

పార్టీ అధ్యక్షులు శ్రీ వై.యస్. జగన్ మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు, దిగువ పేర్కొన్న వారిని పార్టీ "రీజినల్ కో-ఆర్డినేటర్ మరియు జిల్లా అధ్యక్షులు"గా నియమించడమైనది.

| REGIONAL CO-ORDINATOR | | |
|---|---|---|
| S.No. | DISTRICT | NAME |
| 1 | Kurnool Nandyala | Sri Bhumana Karunakara Reddy, Ex. MLA Tirupati |
| DISTRICT PARTY PRESIDENTS | | |
| 1 | Chittoor | Sri Nallappagari Venkate Gowda, Ex. MLA Palamaneru |
| 2 | Tirupati | Sri Bhumana Abhinay Reddy |

- పార్టీ కేంద్ర కార్యాలయం

# ప్రొద్దుటూరులో టీడీపీకి షాక్

- **వైయస్ఆర్‌సీపీలోకి 80 కుటుంబాలు**



**వైయస్ఆర్ జిల్లా:** ప్రొద్దుటూరు టౌన్ మోదంపల్లె హరిజనవాడకు చెందిన రాజేశ్‌తో పాటు 80 కుటుంబాలు తెలుగుదేశం పార్టీని వీడి వైయస్ఆర్‌సీపీలో చేరాయి. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా వైయస్ఆర్‌సీపీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నూతనంగా పార్టీలో చేరిన వారితో రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి మాట్లాడి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. స్థానికంగా పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని కోరారు.



# చిత్తూరు జిల్లా వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడిగా ఎన్.వెంకటేగౌడ

- **మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ ఎన్నికతో వైయస్ఆర్‌సీపీ శ్రేణుల సంబరాలు**

**చిత్తూరు:** చిత్తూరు జిల్లా వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడిగా పలమనేరు మాజీ ఎమ్మెల్యే ఎన్.వెంకటేగౌడ ఎన్నికైన సందర్భంగా పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. చిత్తూరులోని వైయస్ఆర్‌సీపీ పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎన్.వెంకటేగౌడకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అధ్యక్షుడిగా ఆయన నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# కర్నూలులో వైయస్ఆర్‌సీపీ నేతలపై కేసులు

- **53 మంది నేతలకు టూటౌన్ పోలీసుల నోటీసులు**



**కర్నూలు:** కర్నూలు అర్బన్‌లో వైయస్ఆర్‌సీపీ నేతలపై అక్రమ కేసులు, పోలీసుల నోటీసులు కొనసాగుతున్నాయి. కర్నూలు నియోజకవర్గానికి చెందిన 53 మంది వైయస్ఆర్‌సీపీ నేతలపై టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో కేసులు నమోదు చేసి, ఎన్నికల నేపథ్యంలో పోలీస్‌స్టేషన్‌లో హాజరు కావాలని నోటీసులు జారీ చేశారు. నోటీసులు అందుకున్న నేతలు టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో హాజరయ్యారు. 53 మందిలో వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్వీ విజయ మనోహరి, మాజీ ఎంపీ బుట్టా రేణుక, సిటీ అధ్యక్షుడు అహ్మద్ అలీఖాన్ తదితర ముఖ్య నేతలు ఉన్నారు. డీఎస్సీ నియామకాల్లో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ శాంతియుతంగా నిర్వహించిన ర్యాలీకి సంబంధించి తమపై కేసులు నమోదు చేశారని వైయస్ఆర్‌సీపీ నేతలు పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కూటమి ప్రభుత్వం భయంతోనే తమ నేతలపై కేసులు నమోదు చేస్తోందని ఆరోపించారు. అక్రమ కేసులకు భయపడేది లేదని, వాటిపై న్యాయపరంగా పోరాటం చేస్తూనే ప్రజల పక్షాన మరింత బలంగా నిలబడతామని వైయస్ఆర్‌సీపీ నేతలు తెలిపారు. రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వ విధానాలు, అక్రమాలపై మరింతగా పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

# వైయస్ఆర్‌సీపీ బలపర్చిన అభ్యర్థుల విజయమే లక్ష్యం

- **మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి**



అనపర్తి: రామవరం గ్రామంలో నిర్వహించిన వైయస్ఆర్‌సీపీ గ్రామ కమిటీ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి పాల్గొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైయస్ఆర్‌సీపీ బలపర్చిన అభ్యర్థుల విజయానికి పార్టీ శ్రేణులు సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. సమావేశానికి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా పదవీకాలం పూర్తి చేసిన పంచాయతీ పాలకమండలి సభ్యులను డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి, ఆదిలక్ష్మి దంపతులు సత్కరించారు. పార్టీ వివిధ కమిటీల్లో పనిచేస్తున్న నాయకులు, కార్యకర్తలకు గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. స్థానిక ఎన్నికలకు పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉన్నామని పార్టీ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## Social Buzz












# పేదల సంక్షేమానికి తూట్లు

■ మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు



**విజయవాడ:** పేద ప్రజల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం తూట్లు పొడుస్తుందని వైయస్ఆర్‌సీపీ నేత, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు మండిపడ్డారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం మధురానగర్, 66వ డివిజన్‌లో వైయస్ఆర్‌సీపీ ఆధ్వర్యంలో 'గడప గడపకు వైయస్ఆర్‌సీపీ' కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, మాజీ కార్పొరేటర్ జానారెడ్డి పాల్గొని ప్రజలను నేరుగా కలుసుకుని స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 1వ డివిజన్ లెనిన్‌నగర్ పరిధిలోని రైల్వే గేట్ వరకు సుమారు వెయ్యి కుటుంబాలను కలిసినట్లు మల్లాది విష్ణు తెలిపారు.

మల్లాది విష్ణు మాట్లాడుతూ.. కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు పొందడంలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. గత వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వంలో సచివాలయాలు, వాలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రజలకు పారదర్శకంగా సేవలు అందేవని, ప్రస్తుతం సచివాలయ వ్యవస్థను బలహీనపరుస్తున్నారని విమర్శించారు. నిత్యావసర ధరల పెరుగుదల, విద్యుత్ ఛార్జీల భారం, సంక్షేమ పథకాల అమలులో ఇబ్బందులు, ఉమ్మడి కుటుంబాల మ్యాపింగ్ తదితర అంశాలను ప్రస్తావించారు. జగన్ హయాంలో విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో 27 వేల మందికి, అమరావతి ఆర్5 జోన్‌లో వేలాది మందికి ఇళ్ల స్థలాలు అందించామని మల్లాది విష్ణు తెలిపారు. జగనన్న కాలనీల పట్టాలను రద్దు చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. నిలిచిపోయిన ఆర్‌ఓబీ పనులను త్వరగా పూర్తి చేయాలని, అమృత్ పథకం కింద మంచినీటి పనులను వేగవంతం చేయాలని కోరారు. నగరంలో పారిశుద్ధ్య సమస్యలు, చెత్త కుప్పల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నంద్యాల మెడికల్ కాలేజీ ఘటనపై ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ రాజీనామా చేయాలని కోరారు. రానున్న నగరపాలక సంస్థ ఎన్నికలకు వైయస్ఆర్‌సీపీ సిద్ధంగా ఉందని మల్లాది విష్ణు తెలిపారు. ఫ్యాన్ గుర్తుపై పోటీ చేసే అభ్యర్థులను ప్రజలు ఆశీర్వదించాలని ఆయన పిలుపునిచ్చారు.

# రవిచంద్రను పరామర్శించిన వైయస్ఆర్‌సీపీ నేతలు

■ విజయవాడ జిల్లా జైలులో ములాఖత్ ద్వారా విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్‌తో భేటీ



**విజయవాడ:** విజయవాడ జిల్లా జైలులో జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న వైయస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ రవిచంద్రను మాజీ మంత్రి జోగి రమేష్, వైయస్ఆర్‌సీపీ సోషల్ మీడియా వింగ్ రాష్ట్ర అధ్యక్షుడు అంజిరెడ్డి ములాఖత్ ద్వారా కలిశారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితి, కేసు వివరాలను అడిగి తెలుసుకుని, పార్టీ తరఫున అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా జోగి రమేష్ మాట్లాడుతూ.. డీఎస్సీ అభ్యర్థుల తరఫున పోరాడుతూ అన్యాయాన్ని ప్రశ్నించినందుకే కేసులు పెట్టి జైలుకు పంపారని ఆరోపించారు. ప్రశ్నించే గొంతులను కేసులతో భయపెట్టినా తమ పోరాటం ఆగదని, డీఎస్సీ అభ్యర్థుల తరఫున మరింతగా పోరాడతామని తెలిపారు. ప్రజలను అణచివేసే పోరాటాలు, ఉద్యమాలు వస్తాయని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిష్పక్షపాతంగా జరిగితే వైయస్ఆర్‌సీపీకి ప్రజల మద్దతు ఉంటుందని అన్నారు. సోషల్ మీడియా ఇన్‌చార్జ్ అంజిరెడ్డి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతిభ ఆధారంగా కాకుండా ప్యాకేజీల ఆధారంగా ఉద్యోగాలు ఇచ్చిందని ఆరోపించారు. తమపై దాడులతో పాటు సుమారు 250 మందిపై అక్రమ కేసులు పెట్టారని పేర్కొన్నారు. ప్రశ్నించే, పోరాడే గొంతులపై కేసులు పెట్టి భయపెట్టాలని చూస్తున్నారని విమర్శించారు. రాజ్యాంగం స్థానంలో 'రెడ్ బుక్' పేరుతో భయపెట్టే విధానాలను వ్యతిరేకిస్తూ లోకేష్ రాజీనామా చేసే వరకు వైయస్ఆర్‌సీపీ పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు.

# కూటమి పాలనలో విచ్చలవిడిగా గంజాయి, డ్రగ్స్

■ వంద రోజుల డెడ్‌లైన్ ఏమైంది?.. డ్రగ్స్ నెట్‌వర్క్‌ను కూల్చాలి: ఆరే శ్యామల



**తాడేపల్లి :** రాష్ట్రంలో గంజాయి, మాదకద్రవ్యాల అక్రమ రవాణా విచ్చలవిడిగా కొనసాగుతున్నా కూటమి ప్రభుత్వం నియంత్రణలో విఫలమైందని వైయస్ఆర్‌సీపీ అధికార ప్రతినిధి ఆరే శ్యామల విమర్శించారు. తాడేపల్లిలోని వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో గంజాయిని సమూలంగా నిర్మూలిస్తామని చెప్పిన హోంమంత్రి అనిత, ప్రస్తుతం భారీగా డ్రగ్స్ పట్టుబడుతున్న ఘటనలపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు గంజాయి, డ్రగ్స్ రహిత రాష్ట్రం తీసుకొస్తామని హామీలు ఇచ్చిన కూటమి నేతలు, అధికారంలోకి వచ్చాక మాటలకే పరిమితమయ్యారని ఆరే శ్యామల ఆరోపించారు. టీవీ కార్యక్రమాలు, ప్రచారాలకు ఇచ్చే ప్రాధాన్యతను గంజాయి నియంత్రణకు ఇవ్వడం లేదని విమర్శించారు. పోలీసుల వాహనంలోనే గంజాయి, మద్యం పట్టుబడిన ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. గత వైయస్ జగన్ ప్రభుత్వ హయాంలో 'సెబ్'ను ఏర్పాటు చేసి 'ఆపరేషన్ పరివర్తన్' ద్వారా గంజాయి సాగును 90 శాతం నిర్మూలించామని ఆరే శ్యామల తెలిపారు.

- గంజాయి సాగు చేసే గిరిజనులకు ప్రత్యామ్నాయ పంటల కోసం విత్తనాలు అందించి ప్రోత్సహించామని పేర్కొన్నారు. అనకాపల్లి కోడూరు వద్ద భారీగా గంజాయిని ధ్వంసం చేసినట్లు గుర్తుచేశారు. ఇటీవల గోకవరం, అనకాపల్లి, విశాఖ, అల్లూరి జిల్లాల్లో లిక్విడ్ గంజాయి, గంజాయి, ఎండీఎంఏ, హాష్ ఆయిల్ వంటి మాదకద్రవ్యాలు పట్టుబడిన ఘటనలను ఆమె ప్రస్తావించారు. అధికారిక 'ఈగల్' వెబ్‌సైట్ గణాంకాల ప్రకారం వేల సంఖ్యలో కేసులు నమోదై, భారీ మొత్తంలో మాదకద్రవ్యాలు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఇన్ని కేసులు నమోదవుతున్న సమయంలో రాష్ట్రంలో డ్రగ్స్ నియంత్రణ సాధించినట్లు ప్రభుత్వం ఎలా చెబుతోందని ప్రశ్నించారు. గంజాయి కేసుల్లో పరారీలో ఉన్న నిందితుల అరెస్టులు, పెండింగ్ వారెంట్లు, డ్రగ్స్ సరఫరా వెనుక ఉన్న ఫైనాన్షియర్లు, సిండికేట్ సూత్రధారులపై తీసుకున్న చర్యల వివరాలను ప్రభుత్వం వెల్లడించాలని ఆరే శ్యామల కోరారు. కళాశాలలు, హాస్టళ్ల సమీపంలో డ్రగ్స్ విక్రయాలపై నమోదైన కేసులను జిల్లాలవారీగా బయటపెట్టాలని డిమాండ్ చేశారు. చిరు వ్యాపారుల అరెస్టులతో సమస్య పరిష్కారం కాదని, డ్రగ్స్ సరఫరా వెనుక ఉన్న పూర్తి నెట్‌వర్క్‌ను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆరే శ్యామల అన్నారు. యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కేవలం ప్రచారాలకు పరిమితం కాకుండా గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు ప్రభుత్వం సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# డీఎస్సీ తరహాలోనే స్విమ్స్ నియామకాల్లో అవినీతి

■ టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డి



**తిరుపతి:** చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్విమ్స్‌లో 116 పోస్టుల భర్తీలో భారీగా అక్రమాలు, అవినీతి జరిగాయని టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డి ఆరోపించారు. పాథాలజీ విభాగంలో ఒకే ఉద్యోగానికి ఇద్దరికి నియామక పత్రాలు ఇవ్వడంపై కోర్టును ఆశ్రయించగా, ఇద్దరికీ అర్హతలు లేవని కోర్టు ఆదేశాలు ఇచ్చిందని తెలిపారు. స్విమ్స్‌లోని 116 పోస్టులను అమ్ముకున్నారని భూమన ఆరోపించారు. ఎస్టాబ్లిష్‌మెంట్ విభాగంలో నారా ఆదిశేషయ్య, లోకేష్ సూచనల మేరకు పోస్టులు సిద్ధం చేశారని పేర్కొన్నారు. డీఎస్సీ నియామకాల్లో జరిగిన అక్రమాల తరహాలోనే స్విమ్స్ 116 పోస్టుల ఎంపికలోనూ అవకతవకలు జరిగాయని ఆరోపించారు. డాక్టర్ పోస్టుల నుంచి కింది స్థాయి ఉద్యోగాల వరకు నియామకాల్లో అక్రమాలు చోటుచేసుకున్నాయని అన్నారు. డాక్టర్ జగదీష్, సీఎం చంద్రబాబు బంధువు నారా ఆదిశేషయ్య కనుసన్నల్లోనే పోస్టుల ఎంపిక జరిగిందని భూమన ఆరోపించారు. స్విమ్స్‌లో ఇంత పెద్దఎత్తున పోస్టుల భర్తీలో అవినీతి గతంలో ఎప్పుడూ జరగలేదని పేర్కొన్నారు. వైయస్ జగన్ మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన వెంటనే ఈ నియామకాల్లో జరిగిన అవినీతిపై విచారణ చేయిస్తామని భూమన కరుణాకరరెడ్డి తెలిపారు.

# ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షికి బెయిల్

■ 68 రోజులుగా జైల్లో ఉన్న వైయస్ఆర్‌సీపీ ఎమ్మెల్యే



**కర్నూలు:** ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షికి ఎస్సీ, ఎస్టీ కేసులో హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఆగస్టు 1న చిప్పగిరిలో జరిగిన ఘర్షణకు సంబంధించి ఎమ్మెల్యే విరూపాక్షితో పాటు 38 మందిపై కేసు నమోదు కాగా, ఆయనను అరెస్టు చేసి కర్నూలు జిల్లా జైలులో రిమాండ్‌కు తరలించారు. గత 68 రోజులుగా జైలులో ఉన్న విరూపాక్షికి తాజాగా బెయిల్ లభించింది. ఇప్పటికే మరో కేసులోనూ ఆయనకు బెయిల్ మంజూరైంది.

**ఎమ్మెల్యే విరూపాక్షికి అండగా నిలిచిన పార్టీ అధినేత వైయస్ జగన్**

కర్నూలు జిల్లా జైలులో రిమాండ్‌లో ఉన్న ఆలూరు వైయస్ఆర్‌సీపీ ఎమ్మెల్యే విరూపాక్షిని ఆగస్టు 13న వైయస్ఆర్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పరామర్శించారు. ములాఖత్ ద్వారా ఎమ్మెల్యేతో మాట్లాడి పార్టీ పూర్తి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో చంద్రబాబు డైరెక్షన్‌లో 'రెడ్‌బుక్ రాజ్యాంగం' నడుస్తోందని వైయస్ జగన్ విమర్శించారు. సంగాల గ్రామంలో దాడికి గురైన వైయస్ఆర్‌సీపీ కార్యకర్త గిరిని కాపాడేందుకు వెళ్లిన ఎమ్మెల్యే విరూపాక్షిపై కుట్రపూరితంగా కేసులు పెట్టారని జగన్ ఆరోపించారు. దాడిలో ఎమ్మెల్యే సోదరుడు చేయి విరిగినా వారినే నిందితులుగా చేశారని పేర్కొన్నారు. ఒక టీడీపీ కార్యకర్త తన భార్య దుస్తులను తానే చించి ఎమ్మెల్యేపై ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టించారని, దీనికి సంబంధించిన వీడియోలు కూడా ఉన్నాయని జగన్ పేర్కొన్నారు. అర్ధరాత్రి 2.45 గంటల సమయంలో భారీగా పోలీసులు వచ్చి ఎమ్మెల్యే విరూపాక్షి ఇంటి తలుపులు, సీసీ కెమెరాలను ధ్వంసం చేసి తీసుకెళ్లారని జగన్ గుర్తుచేశారు. పగటిపూట నోటీసులు ఇచ్చి విచారణకు పిలవకుండా అర్ధరాత్రి అరెస్టు చేయాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. బాధితులే నిందితులుగా మారుతున్న పరిస్థితులు నెలకొన్నాయని, ప్రశ్నించే వారిపై కేసులు పెడుతున్నారని విమర్శించారు.



# పక్కనే కృష్ణా నది ఉన్నా..ప్రజలకు గుక్కెడు నీరు కరువు

■ కూటమి పాలన వైఫల్యాలను ఎండగట్టిన మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాస్

**విజయవాడ:** విజయవాడ పశ్చిమ నియోజకవర్గం లోని భవానిపురం పాత 41వ డివిజన్‌లో మాజీ కార్పొరేటర్ ఎండి. ఇర్ఫాన్ ఆధ్వర్యంలో వైయస్ఆర్‌సీపీ పీఏసీ సభ్యుడు, మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాస్ క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు. హరిజనవాడ, అవుట్ ఏజెన్సీ, రంగూన్ సాహెబ్ వీధి, ప్రెసిడెంట్ వీధి, మసీదు వీధి తదితర ప్రాంతాల్లో పర్యటించిన మాజీ మంత్రి, వైయస్ఆర్‌సీపీ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలంపల్లి శ్రీనివాసరావు, మాజీ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, పార్టీ నాయకులు ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాగునీటి సమస్యపై కూడా వెలంపల్లి ఆగ్రహం వ్యక్తం చేశారు.